గులాబీదే జయకేతనం

- తెలంగాణలో గెలిచేది బీఆర్ఎస్సే
- సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా
- గులాబీ పార్టీకే జైకొడుతున్న జనం
- రెండు సర్వేల్లోనూ ఇదే సుస్పష్టం
- 77 సీట్లు వస్తాయన్న రాజ్‌నీతి సర్వే
- 70 సీట్లు గ్యారంటీ అంటున్న శ్రీ ఆత్మసాక్షి

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గులాబీ జయకేతనమే అని తేలిపోయింది. ఏ సర్వే తీసుకొన్నా.. ఏ ఒపీనియన్ పోల్ చూసినా.. బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా అని సుస్పష్టం అవుతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయమని వెల్లడవుతున్నది. ఇండియా టీవీ, మిషన్ చాణక్య, ఎన్‌పీఐ, ఈఎన్‌టీ, ప్రముఖ జర్నలిస్టుల ఒపీనియన్ పోల్స్‌లో ఆ వర్గం.. ఈ వర్గం అన్న తేడాలేకుండా సబ్బండ వర్గాలు సీఎం కేసీఆర్ నాయకత్వం పట్ల సంతృప్తిని వ్యక్తంచేస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ కొలువుదీరాలని ఆకాంక్షిస్తున్నాయి. తాజాగా, 77 సీట్లతో అధికారం మరోసారి బీఆర్ఎస్‌దేనని రాజ్‌నీతి ఒపీనియల్ పోల్ స్పష్టం చేసింది. బీఆర్ఎస్ పార్టీ 64 –70 సీట్లతో హ్యాట్రిక్ కొడుతుందని శ్రీ ఆత్మసాక్షి సర్వే సంస్థ వెల్లడించింది. కౌలు రైతుల్లో 47శాతం, రైతుల్లో 53 శాతం, విద్యార్థుల్లో 39 శాతం మంది బీఆర్ఎస్‌కే ఓటేస్తామని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే కొలువుదీరాలని ఆకాంక్షిస్తున్నారు.

70 సీట్లతో అధికారంలోకి

అధికార బీఆర్ఎస్ 64 –70 సీట్లతో అధికారంలోకి వస్తుందని శ్రీఆత్మసాక్షి సర్వే ప్రకటించింది. 'మూడ్ ఆఫ్ తెలంగాణ' పేరుతో ఈ సంస్థ మూడు విడతల్లో సర్వే నిర్వహించి, ఫలితాలను వెల్లడించింది. జూలై, ఆగస్టు, అక్టోబర్ మాసాల్లో ఈ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాభిప్రాయసేకరణ జరిపింది. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ 37 –43 సీట్లతో రెండోస్థానంలో ఉండగా, బీజేపీ 5–6, ఎంఐఎం 6 –7 స్థానాలు దక్కించుకుంటాయని వెల్లడించింది. మరో 6 స్థానాల్లో గట్టిపోటీ ఉంటుందని సంస్థ అంచనావేయగా, వీటిలో మూడు స్థానాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు, బీజేపీ ఒక స్థానంలో ముందంజలో ఉండే అవకాశమున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు బీఆర్ఎస్‌కు బలమైన అండగా ఉన్నట్టు సర్వేలో తేలింది. ప్రసుత ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల జనం సంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో 1.75 శాతం ఓటర్లు ఎటూ తేల్చుకోలేకపోగా, వీరిలో 80 శాతం ఎన్నికల్లో గల ఊపును బట్టి గెలిచే పార్టీవైపే ఉంటారని సంస్థ వర్గాలు అంచనావేశాయి.

పార్టీలవారీగా సీట్లు, ఓట్ల శాతం



శ్రీ ఆత్మసాక్షి సర్వే ప్రధానాంశాలు

- సంపన్నుల్లో 36 శాతం, మధ్యతరగతిలో 41, పేదల్లో 50 శాతం, నిరుపేదల్లో 51 శాతం మంది బీఆర్ఎస్‌కే జైకొట్టారు.
- కాంగ్రెస్‌కు సంపన్నుల్లో 30, మధ్యతరగతిలో 39, పేదల్లో 40, నిరుపేదల్లో 42 శాతం మాత్రమే మద్దతుగా నిలిచారు.
- బీజేపీకి సంపన్నుల్లో 28, మధ్యతరగతిలో 16, పేదల్లో 7, నిరుపేదల్లో 4 శాతం మాత్రమే అండగా ఉన్నారు.
- మతాలపరంగా తీసుకొంటే అన్ని మతాల వారు బీఆర్ఎస్ వెంటే నిలిచారు. హిందువులు 46, ముస్లింలు 47, క్రిస్టియన్ 45 శాతం బీఆర్ఎస్ పక్షాన ఉన్నామని తేల్చి చెప్పారు.
- కాంగ్రెస్‌కు హిందువులు 40, ముస్లింలు 44, క్రిస్టియన్లు 42 శాతం, హిందుత్వ పార్టీ అని చెప్పుకొనే బీజేపీ పట్ల కేవలం 12 శాతం మాత్రమే సుముఖంగా ఉన్నారు. ఇక ముస్లింలు, క్రిస్టియన్లు 3 శాతం చొప్పున అండగా ఉన్నారు.
- అన్ని వయసులవారు బీఆర్ఎస్ ప్రభుత్వమే కొలువుదీరాలని ఆకాంక్షిస్తున్నారు. 61 ఏండ్లకు పైబడిన వారు 51 శాతం, 51–60 మధ్య వయస్కులు 50 శాతం, 41–50 మధ్య వయస్కులు 48 శాతం, 31–40 మధ్య వయస్కులు 40, 18–30 ఏండ్ల మధ్య వయస్కులు 38 శాతం బీఆర్ఎస్‌కే ఓటేస్తామని చెప్పారు.

వృత్తులవారీగా ఓట్లశాతం

వృత్తులు	బీఆర్ఎస్	కాంగ్రెస్	బీజేపీ	ఇతరులు
విద్యార్థులు	39	42	16	3
నిరుద్యోగులు	39	42	10	9
ప్రభుత్వ ఉద్యోగులు	46	45	6	3
ప్రైవేట్ ఉద్యోగులు	50	37	8	5
చిన్న వ్యాపారస్తులు	50	41	6	3
వేతనజీవులు	58	33	6	3
గృహిణులు	50	41	7	2
రైతులు	53	37	5	5
కౌలు రైతులు	47	42	5	6
ఆర్టీసీ ఎంప్లాయిస్	51	40	5	4
అంగన్‌వాడీ, ఆశా, డ్వాక్రా	49	42	6	3
ఆటోడ్రైవర్లు	50	41	6	3

బీఆర్ఎస్‌కు 77 సీట్లు

అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ 77 సీట్లతో అధికారాన్ని దక్కించుకుంటుందని రాజ్‌నీతి సంస్థ సర్వేలో తేలింది. ఉచితాలంటూ, 6 గ్యారెంటీలంటూ ఊదరగొడుతున్న కాంగ్రెస్ 29 సీట్లకే పరిమితం కానున్నది. బీజేపీ 6 స్థానాలతో సరిపెట్టుకోనుండగా బీఎస్పీ సహా ఇతరులు ఖాతా తెరిచే అవకాశం లేదని రాజ్‌నీతి సంస్థ సర్వేలో వెల్లడయ్యింది. సర్వే ఫలితాలను సోమవారం ఆ సంస్థ విడుదల చేసింది. హైదరాబాద్‌లోని 6 అసెంబ్లీ సెగ్మెంట్లు, మునుగోడు మినహా 112 నియోజకవర్గాల్లో సర్వే నిర్వహించింది. బీఆర్ఎస్ 43.35 శాతం ఓట్లను దక్కించుకోనుండగా, కాంగ్రెస్ 34 శాతం ఓట్లకే పరిమితంకానున్నదని సర్వేలో తేలింది.

సామాజికవర్గాలవారీగా ఓట్లశాతం ఇలా..

సామాజికవర్గం	బీఆర్ఎస్	కాంగ్రెస్	బీజేపీ	ఇతరులు
యాదవ	50	32	16	2
గౌడ్	49	36	12	3
ఇతర బీసీ కులాలు	49	42	7	2
మాదిగ	45	37	12	6
కంసాలి	46	32	19	3
ఎస్టీ	46	34	14	6
మాల	41	41	15	3
పద్మశాలి	40	33	25	2
ఓసీ	39	37	20	4
ముదిరాజ్	37	39	17	7

ఓటింగ్ శాతం ఇలా.

పార్టీ	ఓటింగ్‌శాతం	సీట్లు
బీఆర్ఎస్	42.5	64-70
కాంగ్రెస్	36.5	37-43
బీజేపీ	10.75	5-6
ఎంఐఎం	2.75	6-7
ఇతరులు	7.5	1-2

ప్రాంతాలవారీగా ఓటింగ్ శాతం..

పార్టీ	గ్రామీణ ప్రాంతాలు	పట్టణ ప్రాంతాలు
బీఆర్ఎస్	50	42
కాంగ్రెస్	40	36
బీజేపీ	05	18
ఇతరులు	05	04

5 గంటల కరెంటు హాస్యాస్పదం

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ నేతలు తెలంగాణలో కరెంటు గురించి మాట్లాడటం.. కడుపు నిండా మృష్టాన్న భోజనం చేసిన వాడికి పేలాల ఫలహారం పెడతామన్నట్టుగా ఉన్నదని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలు అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.. కర్ణాటకలో 5 గంటల కరెంట్ ఇస్తున్నామని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం శివకుమార్ మాట్లాడటంపై ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల కరెంట్ లభిస్తున్నదని, అన్నదాతల ముఖంలో ఆనందం వెల్లివిరుస్తున్నదని కోలేటి తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ వారి ప్రాథమిక ప్రకటన
ఫారం–VI
(చట్టం–30/2013లోని సెక్షన్–11(1) మరియు సబ్ రూల్–1 రూల్ 19 ప్రకారం)
రెవెన్యూ డివిజనల్ అధికారి, భద్రాచలం మరియు భూసేకరణ అధికారి తేది: 26-08-2023
సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్: సి./153/2023
జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం గారి ఉత్తర్వులు: జి/2284/2023 తేది: 15-09-2023
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజపత్రం నెం: బి3/69/2023 తేది: 20-09-2023

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలంలో యస్. కొత్తగూడెం గ్రామములోగల విస్తీర్ణం ఎ. 7.02 ¾ గుం.లు ఈ దిగువ చూపిన భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ నిర్మాణము నిమిత్తం భూమి అవసరమైయున్నదని భావించినందున భూసేకరణలోని సముచిత పరిహారం మరియు పారదర్శకత పునరావాస పునరాశ్రయ చట్టం–2013 (నెం.30/2013)లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనున్నది.

భూసేకరణ వల్ల భూ నిర్వాసితులయ్యే కుటుంబాలు ఏమియూ లేవు. నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునః:నిర్మాణం అంశాలకు పర్ణశాల గ్రామములోని క్రింద షెడ్యూల్‌లో సూచించిన సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ నిర్మాణము నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు శ్రీయుత కలెక్టర్/జిల్లా మేజిస్ట్రేట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు శ్రీయుత అదనపు కలెక్టరు, భద్రాద్రి కొత్తగూడెం వారిని ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించినారు.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలంలో మరియు యస్. కొత్తగూడెం గ్రామములో భూమి విస్తీర్ణం ఎ. 7.02 ¾ గుం.లు భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూల్
గ్రామం: కొత్తగూడెం మండలం : దుమ్ముగూడెం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం

క్ర. సం.	సర్వే నెం. (సబ్ డివిజన్ ప్రకారం)	సర్వే నెం. (పహాణి ప్రకారం)	భూమి యాజమాన్యం	భూమి యొక్క రకం	ఎంజాయిమెంట్ సర్వే విస్తీర్ణం	ఆసక్తి గల వ్యక్తి మరియు చిరునామా: పట్టాదారుని పేరు	అనుభవదారుని పేరు	చెట్లు, కట్టడములు రకం & సంఖ్య
1	2	3	4	5	6	7	8	9
1	3/1A/B	3/1	ప్రభుత్వ	మెట్ట	0.03	ప్రభుత్వ భూమి	డొంక	–
2	3/2/A/B	3/2	పట్టా	మెట్ట	0.05 ½	పిన్నింటి రామ్మోహన్‌రావు తండ్రి హరి లక్ష్మణరావు	తంత్రపల్లి విద్యాసాగర్ తండ్రి వెంకటనర్సయ్య	తాటి-12
3			పట్టా	మెట్ట	0.00 ½		తంత్రపల్లి లెనిన్ కుమార్ తండ్రి సత్యనారాయణ	
4	3/3/A/B	3/3	పట్టా	మెట్ట	0.08	చిరితాని జగన్మోహన్‌రావు తండ్రి యాకయ్య	చిరితాని జగన్మోహన్‌రావు తండ్రి యాకయ్య	తాటి-3
5	3/4/A/B	3/4	పట్టా	మెట్ట	0.04	నకిరికంటి మంగమ్మ భర్త మారయ్య	దండెల జోగయ్య తండ్రి నర్సయ్య మరియు నకిరికంటి రాజు తండ్రి వీరయ్య మధ్య వివాదము కలదు	
6	3/5/A	3/5	పట్టా	మెట్ట	0.02	గొల్లపూడి అప్పయ్య తండ్రి మునయ్య	గొల్లపూడి పున్నమ్మ భర్త కొర్రయ్య	తాటి-4
7	3/6/A	3/6/1	పట్టా	మెట్ట	0.02	గొల్లపూడి కొర్రయ్య తండ్రి బొర్రయ్య	గొల్లపూడి కొర్రయ్య తండ్రి బొర్రయ్య	తాటి-1 కుంకుడు-1
8	3/7/A	3/7/1	పట్టా	మెట్ట	0.02	గొల్లపూడి కమల భర్త నరసింహా రావు	గొల్లపూడి కమల భర్త నరసింహా రావు	తాటి-2
9	3/8/A	3/8	పట్టా	మెట్ట	0.01	గంటసాల శ్రీను తండ్రి సత్యనారాయణ	గంటసాల శ్రీను తండ్రి సత్యనారాయణ	తాటి-3
10	3/9/B	3/9	పట్టా	మెట్ట	0.02	తంత్రపల్లి నాగయ్య తండ్రి రామయ్య	తంత్రపల్లి విద్యాసాగర్ తండ్రి వెంకటనర్సయ్య	తాటి-4
11	3/10/B	3/10	పట్టా	మెట్ట	0.10	బోనాసి రామయ్య	బోనాసి యశ్వంత్ తండ్రి సత్యనారాయణ	తాటి-12
12	3/11/A	3/4			0.04	పిన్నింటి రామ్మోహన్‌రావు తండ్రి కృష్ణారావు	అనిశెట్టి పద్మ భర్త వెంకటేశ్వర రావు	
13			పట్టా	మెట్ట	0.01 ½		కోట నాగమణి భర్త రాము	తాటి-2
14			పట్టా	మెట్ట	0.01 ½		కోట నీలవేణి భర్త వీరయ్య	తాటి-3
15	3/12/A	3/12	ప్రభుత్వ		0.07	ప్రభుత్వ భూమి	బోనాసి యశ్వంత్ తండ్రి సత్యనారాయణ	తాటి-3
16	3/13/A/B	3/13/AA	పట్టా	మెట్ట	0.07	నోముల రజిత భర్త సాయి శివరావు	నోముల సాంబశివరావు తండ్రి వెంకటేశ్వర్లు	తాటి-6
17		3/13	పట్టా	మెట్ట	0.07	పిట్ట వెంకయ్య తండ్రి తిరుపతయ్య	పిట్ట ఫణికుమార్ తండ్రి రామయ్య	తాటి-2
18	3/14/A/B	3/14	పట్టా	మెట్ట	0.18	పిట్ట వెంకయ్య తండ్రి తిరుపతయ్య	పిట్ట అచ్యుతరావు తండ్రి వీరయ్య	తాటి-9
19	4/5/A/B	4/5	పట్టా	మెట్ట	0.08	పిన్నింటి రామ్మోహన్ రావు తండ్రి హరి	తంత్రపల్లి వెంకటేష్ తండ్రి చంద్రయ్య	తాటి-2
20			పట్టా	మెట్ట	0.08	లక్ష్మణరావు, పిన్నింటి సాయి ప్రకాష్ శివాజీ	తంత్రపల్లి శ్రీనివాస రావు తండ్రి నర్సయ్య	తాటి-3
21			పట్టా	మెట్ట	1.04	తండ్రి కృష్ణారావు	మామిడి బాబురావు తండ్రి నర్సింగరావు	
22	4/9/A/B	4/9/1	పట్టా	మెట్ట	0.14	బిల్లా జోగేశ్వరరావు తండ్రి చంద్రయ్య	బిల్లా జోగేశ్వరరావు తండ్రి చంద్రయ్య	
23	4/10/A	4/10/2	పట్టా	మెట్ట	0.09 ¾	బిల్లా యుగెందర్ తండ్రి పూర్ణచందర్ రావు	బిల్లా జోగమ్మ భర్త పూర్ణచందర్ రావు	
24		4/10	పట్టా	మెట్ట	0.06	బిల్లా రామమ్మ భర్త జోగయ్య	బిల్లా మధుసూదన్‌రావు తండ్రి జోగయ్య	
25	5/3/A	5/3	ప్రభుత్వ	మెట్ట	0.26	కోట్ల శాంతరావు తండ్రి మధుసూధన్ రావు	బిల్లా నరసింహారావు తండ్రి చంద్రయ్య మరియు బొద్దు వెంకయ్య తండ్రి బాపనయ్య మధ్య వివాదము కలదు	
26	5/4/A	5/4	పట్టా	మెట్ట	0.18	మంద వెంకటేశ్వరరావు తండ్రి వెంకట బుచ్చయ్య	మంద వెంకటేశ్వరరావు తండ్రి వెంకట బుచ్చయ్య	తాటి –2
27		5/4/A A/1/3	పట్టా	మెట్ట	0.10	మంద శ్రీనివాసరావు తండ్రి రాఘవయ్య	మంద శ్రీనివాసరావు తండ్రి రాఘవయ్య	తాటి –3
28		5/4/A A/1/1	పట్టా	మెట్ట	0.10	మంద హరిబాబు తండ్రి రాఘవయ్య	మంద హరిబాబు తండ్రి రాఘవయ్య	తాటి –3
29		5/4AA /1/2	పట్టా	మెట్ట	0.10	మంద నాగేశ్వరరావు తండ్రి రాఘవయ్య	మంద నాగేశ్వరరావు తండ్రి రాఘవయ్య	తాటి –3
30	5/8/A	5/8/2	పట్టా	మెట్ట	0.06	మంద వీరయ్య తండ్రి వెంకట నర్సయ్య	మంద రామచంద్రయ్య తండ్రి వెంకటనర్సయ్య	తాటి –1
31			పట్టా	మెట్ట	0.06		మంద వీరయ్య తండ్రి వెంకటనర్సయ్య	తాటి –2
32	11/B	11/B	ప్రభుత్వ	మెట్ట	0.21	ప్రభుత్వ భూమి	డొంక	
		మొత్తం			7.02 ¾			తాటి–85 కుంకుడు –1

సంక్షిప్తం

క్రమ సంఖ్య	భూమి రకం	విస్తీర్ణం (య.గుం.)	క్రమ సంఖ్య	మరియు వివరములు	కట్టడములు సంఖ్య	చెట్లు
1	పట్టా భూమి	6.18 ¾	2	తాటి	0	85
2	ప్రభుత్వ భూమి	0.24	3	కుంకుడు	0	1
	మొత్తం	7.02 ¾		మొత్తం		86

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూనిర్వాసితుల పునరావాసం మరియు పునఃనిర్మాణ చట్టం, 2013 (నెం. 30/2013 సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీచేయనైనది. భూమి యొక్క ప్లాను మరియు వివరాలు జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు భూసేకరణ అధికారి రెవెన్యూ డివిజినల్ అధికారి, భద్రాచలం గారి కార్యాలయంలో వుంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.

రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెంగారు, భూసేకరణ అధికారి సీతమ్మ సాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్టు మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, భద్రాచలం గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశంలో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెంగారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధించిన భూయజమానులు ఏదైనా అభ్యంతరాలున్నయెడల చట్టంలోని 15వ విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/రెవెన్యూ డివిజనల్ అధికారి, భద్రాచలం వారికి ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరాలున్నయెడల తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా తెలియజేయాల్సి వున్నది.

సం/- శ్రీ యం.మంగీలాల్, భూసేకరణ అధికారి, సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్, మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, భద్రాచలం
సం/- శ్రీ పి.రాంబాబు, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సం/-శ్రీమతి డా.ప్రియాంక అల., జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
DIPR R.O. No. 726/LA-PP/Advt/PUB/2023-24

గాంధీభవన్‌ను సైతం అమ్మేస్తరు

- అధికారమిస్తే రాష్ట్రాన్ని అమ్ముతారు
- కాంగ్రెస్‌పై పీజేఆర్ తనయుడు విష్ణు ధ్వజం
- త్వరలో బీఆర్ఎస్‌లో చేరనున్నట్టు ప్రకటన
- సముచిత స్థానమిస్తామన్న హరీశ్

విష్ణువర్ధన్‌రెడ్డిని కలిశాక మీడియాతో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇంకెన్నాళ్లో మనుగడ సాధించే పరిస్థితి లేదని, ప్రస్తుతమున్న ఆ పార్టీ నేతలు త్వరలో గాంధీభవన్‌ను కూడా అమ్మేస్తారని పీ జనార్దన్‌రెడ్డి తనయుడు, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పీ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రాన్ని అప్పగిస్తే ఏ చైనాకో, అమెరికాకో అగ్గువకు అమ్మేస్తారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి తన తండ్రి పీజేఆర్, ఆ తరువాత తాను ఎన్నో ఏండ్లు సేవలందించామని, కానీ ప్రస్తుత నేతలు డబ్బుకు అమ్ముడుపోయి తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ తనకే వస్తుందన్న ధీమాతో ఉన్న విష్ణు.. రెండో జాబితాలో తనకు బదులుగా అజారుద్దీన్ పేరు రావడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు సోమవారం రాత్రి ప్రకటించారు. త్వరలో అధికార బీఆర్ఎస్‌లో చేరుతానని విష్ణు ప్రకటించారు. మంత్రి హరీశ్‌రావు సోమవారం దోమలగూడలోని విష్ణువర్ధన్‌రెడ్డి నివాసానికి వెళ్లి, బీఆర్ఎస్‌లో చేరాలని ఆహ్వానించారు. అనంతరం వారిద్దరూ మీడియాతో మాట్లాడారు.

విష్ణుకు సముచిత స్థానం: మంత్రి హరీశ్

పీజేఆర్ గౌరవాన్ని కాపాడేలా ఆయన తనయుడు విష్ణువర్ధన్‌రెడ్డికి బీఆర్ఎస్‌లో సముచిత స్థానాన్ని కల్పిస్తామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పీజేఆర్ అని.. సీఎల్పీ నాయకుడిగా ఆయన ఎంత కష్టపడ్డారో అందరికీ తెలుసునని అన్నారు. పేదల కోసం కృషిచేసిన గొప్ప నాయకుడు పీజేఆర్ అని కొనియాడారు. ఉద్యమం సమయంలో విష్ణు తెలంగాణ కోసం నిలబడ్డారని, పులిచింతల ప్రాజెక్టు కట్టొద్దని అసెంబ్లీలో తాము ప్లకార్డులు పట్టుకొంటే.. అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉండి తమకు మద్దతునిచ్చారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కొన్ని ముఠాల చేతుల్లోకి వెళ్లిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లను రూ.ఐదు కోట్లకు ఒకటి చొప్పున అమ్ముకుంటున్నారని ఆ పార్టీ నాయకులే ఆరోపిస్తున్నారని అన్నారు. ఇట్లాంటోళ్ల చేతుల్లో రాష్ట్రం ఉంటే ఏమవుతుందో ప్రజలే ఆలోచించుకోవాలని మంత్రి హరీశ్ కోరారు.

గంట ముందేపోలింగ్ ముగింపు

మొదటిపేజీ తరువాయి...

ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితీశ్‌కుమార్ వ్యాస్, డైరెక్టర్ (వ్యయం) పంకజ్ శ్రీవాస్తవ సోమవారం తెలంగాణ సీఈవో వికాస్‌రాజ్, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు బాస్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ సమయం కుదింపుపై నవంబర్ 3న ఎన్నికల సంఘం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయనున్నట్టు పేర్కొన్నది. పోలింగ్ బూత్‌ల నుంచి రిసెప్షన్ సెంటర్‌కు ఎన్నికల సిబ్బంది, ఈవీఎంలను పొద్దుపోకముందే తరలించడానికి అనువుగా ముందుగానే పోలింగ్ ముగించాలని పోలీసులు చేసిన సూచనతో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.

సామాన్యుల నగదు విడుదల చేయండి

రాజకీయాలు, ఎన్నికలతో సంబంధం లేకుండా తనిఖీల్లో పట్టుబడిన సామాన్యుల నగదును ఇచ్చేయాలని రాష్ట్ర అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. జిల్లా గ్రీవెన్సెస్ కమిటీల అనుమతి తర్వాత ఆ మొత్తాన్ని వీలైనంత త్వరగా విడుదల చేయాలని యంత్రాంగాన్ని సూచించింది. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితీశ్‌కుమార్ వ్యాస్ మాట్లాడుతూ నవంబర్ 3 నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర అధికారులకు అదనపు సీఈవో లోకేశ్‌కుమార్, డిప్యూటీ సీఈవో సత్యవాణి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి మహేశ్ భగవత్, పోలీసు నోడల్ అధికారి సంజయ్‌కుమార్ జైన్ తమ పరిధిలో తీసుకున్న చర్యలను వివరించారు.

18 వేల వీల్‌చైర్లు

దివ్యాంగులు, వృద్ధుల కోసం రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో 18 వేల వీల్‌చైర్లను ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. వీటిని కొనుగోలు చేసే ప్రక్రియ కొనసాగుతున్నది. ఓట్లను తొలగించడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే నాటికి 10.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వాటన్నింటిని పరిష్కరించామని, మరో 10 వేల దరఖాస్తులను పరిశీలించాల్సి ఉందని, రెండు రోజుల్లో పరిష్కరిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు. అక్టోబరు 9 తర్వాత ఓట్లను తొలగించడానికి వచ్చిన దరఖాస్తులను ఎన్నికల తర్వాతే పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఉపేందర్‌రావు

ఏసీబీకి చిక్కిన జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం

- 13 వేల లంచం తీసుకుంటూ దొరికిన ఉపేందర్‌రావు
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ వీవీ రమణామూర్తి

కలెక్టరేట్, అక్టోబర్ 30: రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయాల కార్యాలయంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉపేందర్‌రావు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు సోమవారం పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ వీవీ రమణామూర్తి మీడియాకు వివరాలు వెల్లడించారు. వీర్నపల్లి మండలం అడవి పదిరకు చెందిన భూక్యా సరిత టిప్పర్ సబ్సిడీ కోసం కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ హైదరాబాద్‌కు దరఖాస్తు చేసుకున్నది. దరఖాస్తును ఆమెకు అనుకూలంగా పంపడానికి ఉపేందర్‌రావు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న రూ.17 వేలు తీసుకోగా.. మిగతా రూ.13 వేలు భూక్యా శివకుమార్ (సరితకు సంబంధించిన బంధువు) వద్ద పట్టణంలోని జడ్పీ హైస్కూల్ గీతానగర్‌లో తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఉపేందర్‌రావుపై కేసు నమోదు చేసి, ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్టు డీఎస్పీ తెలిపారు.

బీఎస్పీ రెండో జాబితా విడుదల

39 స్థానాలకు అభ్యర్థుల ఖరారు

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల రెండో జాబితాను బహుజన్ సమాజ్‌పార్టీ (బీఎస్పీ) సోమవారం విడుదల చేసింది. 39 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. 20 మందితో తొలిజాబితాను విడుదల చేయగా, తాజాగా మరో 39 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా 60 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉన్నది. కోరుట్ల నుంచి పూదరి నిశాంత్ కార్తికేయ, రాజేంద్రనగర్ నుంచి ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, మునుగోడు నుంచి శంకరాచారిలకు టికెట్లు కేటాయించారు.

జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ అనుపమలకు జ్ఞాపికలను అందజేసి సత్కరిస్తున్న హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే

ఇద్దరు జడ్జీలకు ఘనంగా వీడ్కోలు

ఘనంగా హైకోర్టు వీడ్కోలు

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర హైకోర్టు నుంచి ఇతర రాష్ట్రాలకు బదిలీ అయిన జస్టిస్ మున్నూరి లక్ష్మణ్, జస్టిస్ జీ అనుపమ చక్రవర్తికి సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. వీరిలో జస్టిస్ లక్ష్మంవ రాజస్థాన్ హైకోర్టుకు, జస్టిస్ అనుపమ పాట్నా హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే అధ్యక్షతన మొదటి కోర్టు హాలులో సోమవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్వర్యంలో వారిద్దరినీ సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు పీ నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ నర్సింహారెడ్డి. అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ప్రవీణ్ కుమార్, పీపీ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టులోని మొత్తం 42 జడ్జి పోస్టులకు గాను ప్రస్తుతం సీజేతో కలిపి 30 మంది ఉన్నారు. జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ అనుపమ బదిలీతో ఈ సంఖ్య 28కి తగ్గుతుంది. వీరిలో జస్టిస్ చిల్లకూరు సుమలత, జస్టిస్ ముమ్మినేని సుధీర్‌కుమార్‌ను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

శ్రీనివాస్‌గౌడ్‌కు లక్ష మెజార్టీ ఖాయం

మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ వెల్లడి

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం బీఆర్ఎస్‌లో చేరిన ఆయన సోమవారం మహబూబ్‌నగర్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'మారుతున్న మహబూబ్‌నగర్ ముఖచిత్రం' పేరిట నియోజకవర్గ అభివృద్ధిపై రూపొందించిన పుస్తకాన్ని ఎర్ర శేఖర్‌కు మంత్రి అందజేశారు. అనంతరం ఎర్ర శేఖర్ మాట్లాడుతూ.. పదేండ్లలో పాలమూరును ఊహించని స్థాయిలో అభివృద్ధిలో పరుగులు పెట్టించిన శ్రీనివాస్‌గౌడ్‌కు అఖండ మెజార్టీ ఖాయమని చెప్పారు. ఇందుకోసం తామంతా కష్టపడుతామని స్పష్టంచేశారు. మరింత అభివృద్ధి కావాలంటే ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓటేయాలని కోరారు. పాలమూరులో ప్రతిపక్షాలు ఖాళీ అవుతున్నాయని తెలిపారు.